# పాటల మధువని



స్వాతీ శ్రీపాద

# పాటల మధువని

శ్రీపాద స్వాతి

© Author

© Sripada Swatee

This digital book is published by -

కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.

సర్వహక్కులూరక్షించబడ్డాయి.

All rights reserved.

No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.

# పచ్చదనం

ఈ వంక ఆ వంక
కనులేవంక తిరిగినా
పచ్చదనం మేసిమేసి
నెమరేసే వేల కనులు

ఒక చిరుతాకిడితృళ్ళింతకే
ఒళ్ళంతాపులకింతలగమకాలై
గాలి ఏట స్నానమాడి
కొలువుదీరె వేల కలలు ....

ఏతలపు పిలుపు పాటగా సాగిందో
ఏ వలపు వీణ నాదమై మోగిందో
ఎన్నెన్నో ఎద కుదిపే రాగాలు
కళ్ళల్లో ఎన్ని యుగాల నిరీక్షణలు

నిదురించి నిదురించిమైమరచి

మనసంత స్వప్నాల డోలికై

ఊయలూగినసంబరాన

హాయిగొలిపేసందడింపున

ఈవంక ఆవంక కనులేవంక తిరిగినా

పచ్చదనమేమేసిసెమరేసె నా మనసు

## ఎట చూసినా...............

ఎట చూసినా కనువిందులే

ఇల పైరు పచ్చనీ పవళింపులే

చిరుజల్లుతడిపేటి

క్రొన్ననల రాగాలు

వెలుగు కొనగోట మీటినా

తలిరాకుమధురిమలు

ఎటుచూసినా...........

అంచెలంచలసిరులు

కొండకోనల తరులు

ఆకాశమంటుతూ

ఆలపించే గిరులు

ఎటు చూసినా ...........

పాదాల జీరాడు పచ్చ ఒకటైతేను

వంపుసొంపులమలచు పచ్చ వేరొకటీ

వయ్యారములు నింపు వంక పచ్చలు వేరు

వరిమోము ముంగురుల తొలిచిగురులేకదా

ఎటు చూసినా .........

నిండారు చెక్కళ్ళనునులేతయౌవనికలు

పసిపాప లాలికై పరవశించే మరులు

పండబారిన గుండె పలవరించే కధలు

అడుగడుగునా విరియు ఆకు సంపెంగలే

ఎట చూసినా కనువిందులే

ఇల పైరు పచ్చనీ పవళింపులే

# నేలంతాపరచుకున్నచీర చెంగు పందిట్లో......

నేలంతాపరచుకున్నచీర చెంగు పందిట్లో
ఏతీగను కదిపినా ఆకుపచ్చ రాగాలే ......

తరులువిరులు పోటీపడి
తలపడి చిరుజల్లై
గిరులంతాపూలవాన
గుభాళించు పరిమళాలు
నేలంతా...

మొక్కలన్నిపొదగిపొదగి
మణిహారమైన భూమి తల్లి
పచ్చల పతకపు మకుటం
అదికాదా మనోహరం
నేలంతా ....

అడుగడుగున అలరించే

తోరణాల సౌరభాలు

పలికెనవే స్వాగతాలు

పచ్చని చిలకల మాదిరి

నేలంతా పరచుకున్న చీర చెరగు పందిట్లో

ఏ తీగను కదిపినా ఆకు పచ్చ రాగాలే ......

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1403**

* * *

Read other books of Swatee Sripada @

**http://kinige.com/kbrowse.php?via=author&name=Sripada+Swatee&id=127**